సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల

(రి.నెం.748/టి.డి)

సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

దరఖాస్తుదారుని సంఖ్య: 16 / 11-10-2024

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు : శ్రీ ఒరగంటి రామకృష్ణ గారు , రాజన్న సిరిసిల్ల.

విషయము: డిస్ట్రిబ్యూషన్ మరియు రిటైల్ సప్లై చేస్తున్న దారి ప్రతిపాదన ఇతర విషయాల పైన అభ్యంతరంలో మరియు సలహా గురించి

సందర్భము : 1.గౌర వనీయ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి తేదీ 20-09-2024 బహిరంగ ప్రకటన సందర్భంగా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | సెస్ ను NPDCL లో కల్పవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ ఇది చాలా నష్టాల్లో ఉన్నాది దానివల్ల వినియోగదారులకు చాలా ఇబ్బంది ఉన్నది | సెస్ సంస్థ 1969 లో స్థాపించబడిన భారత దేశం లో మొట్ట మొదటి గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థ గత 54 సంవ త్సరాలుగా సెస్ తన వినియోగదారులకు ఉత్తమ సేవలను అందిస్తుంది. |
| 2 | సెస్ ఉద్యోగులను ఒకే చోట చాలా సంవత్సరాలుగా ఉంచడం వల్ల కొంతమంది అడ్డదిడ్డంగా రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తూ చిట్టి నడిపిస్తూ , చిట్టీలు నడుపుతున్నారు.అలాంటి చిట్టీల గురించి చాలా సార్లు తిరగడం జరిగింది ట్రాన్సార్మర్లో కాలిపోతే తేవడం గురించి ఇలాంటి వాటికి పాలుపడుతున్నారు | సెస్ ఉద్యోగులకు ట్రాన్స్ఫర్ పాలసీ ప్రకారం ప్రతి సంవత్సరం ట్రాన్స్ఫర్ చేస్తున్నాం.రైతుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారి గురించి ఖచ్చితమైన సమాచారం తో సెస్ పరిపాలన సంచలకులకు ఫిర్యాదు చేసినచో అట్టి ఉద్యోగుల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడును. |
| 3 | రైతుల పొలాల వద్ద ఫీజు పోయిన ట్రాన్సార్మర్ కాలిపోయిన సకాలంలో సేవలు అందించడం లేదు తద్వారా రైతులు చాలా నష్టపోతున్నారు | ఇట్టి విషయం లో ఇంత వరకు పరిపాలనా సంచలకుల వారికి ఎలాంటి పిర్యాదులు అందలేదు.ఎక్కడైనా సెస్ పరిధిలో వినియోగదారులకు సెస్ సిబ్బంది స్పందించనిచో Toll free నెంబర్:18004250104 కి గాని, పరిపాలన సంచాలకుల గారికి గాని, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినచో అట్టి ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టబడును. |
| 4 | ఇంటి మీటర్ గురించి కేటగిరి 1 తీసుకున్నప్పుడు రేట్లను పెంచినారు సామాన్య ప్రజలు ఇబ్బందిగా ఉంది | CAT-I లో మీటర్ కు ఎలాంటి ధరలు పెంచడం జరగలేదు వినియోగదారుని లోడ్ ప్రకారం మరియు రేగులేషన్ నెం.4/2013 ప్రకారం ఛార్జీలు వసూలు చేస్తున్నాము |

| | | |
|---|---|---|
| 5 | నూతన ఇంటి భవనం నిర్మించుకుంటున్న సమయంలో CAT-II కింద ఇస్తున్నారు దాన్ని CAT-I కింద ఇవ్వాలి | RST (RETAIL SUPPLY TARIFF) నిబంధన ప్రకారం CAT-II కింద ఇవ్వడం జరుగుతుంది. ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాత మళ్లీ CAT- I కి మార్చుతున్నాం. |
| 6 | నేను సెస్ సభ్యుడిగా ఉన్నప్పటికి సెస్ గురించి ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు సెస్ సహకార సంఘు సభ్యుల కు ఇవ్వక మరెవరికి ఇస్తారు ? | మీకు కావలసిన సమాచారం గురించి తగిన దరఖాస్తు ఇచ్చినచో దానికి సంబంధించిన సమాచారం తెలియజేస్తాము |
| 7 | కరెంటు సప్లై సరైన సమయం లో అందించని యెడల రైతులకు యెలాంటి పంట నష్టం జరిగిన సంబందిత అధికారులు హెల్పర్ నుండి MD వరకు నష్ట పరిహారం ఇప్పించాలి అధికారులకు ఫైన్ వెయ్యాలి | విద్యుత్ సరఫరా లో సాంకేతిక సమస్యల తలెత్తినప్పుడు మాత్రమే విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతుంది సెస్ సంస్థ వారు స్వయంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరగదు. |

ఎల్. శ్రీనివాస్ రెడ్డి 19/10/24

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల